# Hon'ble Member of Parliament Smt.DKArunavisitsAIIMSBibinagar

నమస్తే తెలంగాణ

## ఎయిమ్స్‌లో పేదలకు మెరుగైన వైద్యం

### మరో సంవత్సర కాలంలో పూర్తి స్థాయి వైద్యసేవలు

### ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ

బీబీనగర్, జూన్ 12 : ఎయిమ్స్‌లో పేదలకు మరో సంవత్సర కాలంలో పూర్తిస్థాయి వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పది రూపాయలకే అత్యాధునిక వైద్యం అందించాలన్న ఉద్దేశంతో భువనగిరి జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2026 నాటికి పూర్తిస్థాయి సేవలందించడానికి కృషి చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాలు పూర్తయి అందుబాటులోకి వస్తే ఎంతో మంది పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్కూర్ అశోక్ గౌడ్, పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, ఏల చంద్రశేఖర్, రచ్చ శ్రీనివాస్, భువనగిరి సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఎయిమ్స్‌ను సందర్శించిన ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ

13/06/2025 | Yadadri | Page : 2
Source : https://epaper.ntnews.com/

ఈనాడు
epaper.eenadu.net

## ఏడాదిలోపు పూర్తిస్థాయి వైద్య సేవలు

❖ బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన ఎంపీ డీకే అరుణ

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్‌లో ఏడాదిలోపు పూర్తిస్థాయి వైద్య సేవలు ప్రారంభం అవుతాయని ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ తెలిపారు. వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆమె మార్గమధ్యలోని బీబీనగర్ ఎయిమ్స్‌ను గురువారం సాయంత్రం సందర్శించారు. ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బీపీన్ వర్గీస్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ వైద్య బృందం ఆమెకు స్వాగతం పలికారు. ఆసుపత్రిలో తిరిగి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరికరాలు, మౌలిక వసతులపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. బోర్డు మెంబర్‌గా ఎన్నికైన తర్వాత మొదటి సారి ఆసుపత్రికి వచ్చిన ఆమె వైద్య విద్యార్థుల వసతి గృహ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ నిరుపేదలకు తక్కువ ధరలకే మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎయిమ్స్ పని చేస్తోందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి రోగులు ఇక్కడ తక్కువ ఖర్చులతో చికిత్స చేయించుకుంటున్నారని తెలిపారు. భవన నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని ఏడాదిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బీపీన్ వర్గీస్, ఎస్ఈ గోవర్ధన్, భాజపా జాతీయ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, దాసరి మల్లేశం, ఎయిమ్స్ ప్రతినిధులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శ్యామల, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, పొన్నాల చంద్రశేఖర్, నాయకులు అచ్చయ్య, బలరాం, కపిల్, అభిలాష్, వంశీ పాల్గొన్నారు.



బీబీనగర్ ఎయిమ్స్‌లో తిరిగి పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

Date : 13/06/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01

సాక్షి

# పేదలకు వరంలా బీబీనగర్ ఎయిమ్స్

- ఏడాదిలోపు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి
- ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ



ఎయిమ్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న డీకే అరుణ, చిత్రంలో బీజేపీ నాయకులు

బీబీనగర్ : బీబీనగర్‌లోని ఎయిమ్స్ వైద్య కళాశాల తెలంగాణ ప్రాంతంలోని పేదలకు వరంలా మారిందని ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం ఆమె ఎయిమ్స్‌ను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల గురించి ఎయిమ్స్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. త్వరలో బీబీనగర్ ఎయిమ్స్‌పై కేంద్ర ప్రభుత్వం సమీక్ష జరపనుందని, దీంతో ఎయిమ్స్‌ను సందర్శించి వివరాలు తెలుసుకోవడం కోసం వచ్చినట్లు తెలిపారు. అతి తక్కువ ధరలకే వైద్య సేవలు, స్కానింగ్, ఇతర ల్యాబ్ పరీక్షలు జరుతున్నాయని దీంతో పేద ప్రజలకు ఎయిమ్స్‌లో చికిత్స పొందడం ద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. దూర ప్రాంతాల నుంచి సైతం ఎయిమ్స్‌కు వచ్చి ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు, పేద ప్రజల కోసం ఉపయోగపడే విధంగా ప్రధాన మంత్రి మోదీ ఎయిమ్స్ వైద్య కళాశాలలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. మరో ఏడాది లోపు బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయని, నిర్మాణాలు సైతం పూర్తవుతాయని ఆమె చెప్పారు. ఆమె వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ ఉన్నారు.

13/06/2025 | Yadadri(Yadadri District) | Page : 10
Source : https://epaper.sakshi.com/

వార్త

13 Jun 2025 - Page 1




# ఎయిమ్స్‌లో పేదలకు అందుబాటులోకి..

# వైద్య సేవలు

**సంవత్సరంలో పూర్తిస్థాయి వైద్య సేవలు**

**ఎంపీ, ఎయిమ్స్ బోర్డు సభ్యులు డీకే అరుణ**

**బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త:**

బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో పేదలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందిస్తున్నారని ఎంపీ, ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిమ్స్ ఆసుపత్రిలో తక్కువ ధరలకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ లో నిరుపేద కుటుంబానికి చెందిన వారు తక్కువ ఖర్చుతో చికిత్స పొందడంతో డబ్బు ఆదావుతుందని తెలిపారు. ప్రవేట్ ఆసువత్రిలో ఎమ్మారై సేవలు

వార్త

13 Jun 2025 - Page 2

# ఎయిమ్స్‌లో పేదలకు అందుబాటులో వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

సుమారు 24 వేలు ఖర్చవుతుండగా ఎయిమ్స్ లో మూడు వేలకే ఎమ్మారై తీయడం వల్ల నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు 10 రూపాయలకే వైద్యం అందించాలన్న లక్ష్యంతో పేదలకు అందుబాటులో ఉండే విధంగా ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రతిరోజు సుమారు 2 వేల మంది రోగులకు ఓపి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎయిమ్స్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరో సంవత్సరంలో పూర్తిస్థాయిలో ఆస్పత్రి అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. ఇప్పటికే ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని ఇది పూర్తి అయితే ఈ పరిసర ప్రాంత ప్రజలకు అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎయిమ్స్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా ఎయిమ్స్ సందర్శించడం జరిగిందని, ఆస్పత్రిలో ఏ విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నారు, ఎంతమంది రోగులు వస్తున్నారు. ఎక్కడెక్కడ నుండి వస్తున్నారు వంటి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఇకముందు ఆసుపత్రిని సందర్శిస్తూ ఉంటానని తెలిపారు. ఆస్పత్రి లోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఓపి వార్డు సందర్శించి, అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏక్ పెడ్ మా కే నాంపే కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. విద్యార్థుల హాస్టల్ భవనాన్ని సందర్శించారు. ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.పిన్ వర్గీస్, అధికారులు ఆస్పత్రి పనితీరును వివరించారు. ఆసుపత్రి వర్గాల తో పాటు స్థానిక బిజెపి నాయకులు ముందుగా స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, ఏలా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కాదురా అచ్చయ్య, రత్నపురం బలరాం, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, మహిళా మోర్చ అధ్యక్షులు బుల్లెట్ మాధురి, గుంటుపల్లి సత్యం, దయ్యాల కుమారస్వామి, వంశీ గౌడ్, ప్రదీప్ గౌడ్, కడెం పాండు, జల్లి అభిలాష్, కురిమిళ్ళ భాను, మోటి మహేష్, మల్లికార్జున్, కృష్ణ చారి, రావుల సంతు, నరసింగరావు ఉన్నారు.